క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన నల్ల నర్సింహకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.లక్ష ఎల్‌ఓసీని ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, 4వవార్డు అధ్యక్షుడు చెరుకు నరేశ్, కుంభం యువసేన నియోజకవర్గ కన్వీనర్ పెద్దల సుధాకర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కుక్క బాల్‌నర్సింహ, నల్ల లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు శివ, తదితరులు పాల్గొన్నారు.

గోల్డెన్ యూత్ కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ కాలనీకి చెందిన గోల్డెన్ యూత్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ.ముషీర్, ఉపాధ్యక్షులుగా జమీర్, జమాలుద్దీన్, లియాఖత్, కార్యదర్శిగా అప్సర్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ.హన్నుభాయ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక

టీటీనగర్ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20మంది ఆదివారం హైదరాబాద్‌లోని బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ప్రవీణ్‌కుమార్ పార్టీ కండువాలు కప్పి బీఎస్పీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో నాయకులు కొండమడుగు రాజు, పాండు, సరిత, వీరస్వామి, ప్రకాశ్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

నెహ్రూ యువకేంద్రం జిల్లా అడ్వైజర్‌గా హరికృష్ణ

వలిగొండ : మండలంలోని గొల్నెపల్లి చెందిన బీజేపీ నాయకుడు గండికోట హరికృష్ణను కేంద్ర క్రీడా యోజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూత్ ప్రోగ్రామ్ (నెహ్రూ యువ కేంద్రం)కు ఉమ్మడి జిల్లా అడ్వైజర్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను కర్తవ్యంతో నిర్వహిస్తానని, తన నియామానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం గ్రామానికి విచ్చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు బీఎస్పీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నిమ్మల సురేష్, అలకుంట్ల మహేష్, శివరాత్రి ప్రవీణ్, నిఖిల్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మోటకొండూర్ : మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి, కొంతం మోహన్‌రెడ్డి, భాస్కరుణి రఘునాథరాజు, బుగ్గ శ్రీశైలం, వంగపల్లి మహేందర్, వంగపల్లి శ్రీనివాస్, బాల్ద సిద్దులు, రేగు చంద్రశేఖర్, లతీఫ్ పాల్గొన్నారు.

పూర్ణచందర్‌రాజుకు సన్మానం



పూర్ణచందర్‌రాజును సన్మానిస్తున్న సభ్యులు

ఆత్మకూరు(ఎం) : వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మాజీ జెడ్పీటీసీ పి. పూర్ణచందర్‌రాజును తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతీలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారావు, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పూర్ణచందర్‌రాజు జెడ్పీటీసీగా, సర్పంచ్‌గా, టీఎన్జీ తాలుకా అధ్యక్షుడిగా సోషల్ వర్కర్‌గా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించని వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పి. హేమలత, నాయకులు మల్లారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేడు సీపీఎం విస్తృత స్థాయి సమావేశం

చౌటుప్పల్ : సీపీఎం మున్సిపల్ కమిటీ విస్తృత స్థాయి సమావేశాన్ని సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ సభ్యులు తెలిపారు. ఆదివారం విస్తృతస్థాయి సమావేశంపై పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు నర్సింహ్మా, ఎండీ.పాష, లక్ష్మణ్, హిమబిందుఅరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, దాసు, పాల్గొన్నారు.

పంచాయతీ భవనం సిద్ధం

- నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే వీరేశం
- ఏడేళ్ల నిరీక్షణకు తెర
- తీరనున్న ఇబ్బందులు



రామన్నపేట నూతన పంచాయతీ భవనం

రామన్నపేట : ఏడేళ్ల నిరీక్షణ తరువాత రామన్నపేట గ్రామ పంచాయతీ భవనం ప్రారంభానికి నోచుకుంది. చిన్న చిన్న పనులు మినహాయించి నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ వివిధ కారణాలతో చాలాకాలంగా ప్రారంభానికి నోచుకోలేదు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పంచాయతీ భవనాన్ని ప్రారంభించనున్నారు.

మందకొడిగా పనులు

రామన్నపేట నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 2016లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ.12లక్షలు మంజూరయ్యాయి. 2016 సెప్టెంబర్ 7న అప్పటి, ప్రస్తుత ఎమ్మెల్యే వేముల వీరేశం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రారంభంలో వివిధ కారణాలతో నిర్మాణ పనులు మందకొండిగా సాగాయి. బిల్లులు రాకపోవడంతో పనులు మధ్యలో నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ మారారు, ఎట్టకేలకు పనులు పూర్తికావడంతో సోమవారం ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించనున్నారు.

పాతభవనంతో పరేషాన్

ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయతీ భవనం 1975లో నిర్మించారు. భవన నిర్మాణం జరిగి సుమారు 49ఏళ్లు కావడంతో శిథిలావస్థకు చేరింది. పైకప్పు దెబ్బతిని, పెచ్చులూడిపడుతున్నాయి. గదులు సరిపడక సిబ్బంది ఇబ్బంది పడేవారు. నూతనం భవనం ప్రారంభానికి నోచుకోవడంతో సిబ్బందికి ఇబ్బందులు ఇక నుంచి తప్పనున్నాయి.

ఇబ్బందులు తొలగిపోతాయి



పాత పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరింది. వర్షాకాలంలో గోడల ఉంచి నీరు కారుతుంది. నూతన భవనం అందుబాటులోకి రావడంతో సమస్యలు తొలగి పోతాయి. నా పదవీ కాలంలో నూతన భవనంను ప్రారంభించుకోవడం సంతోషదాయకం.

– గోదాసు శిరీష, సర్పంచ్, రామన్నపేట

వైద్య రంగంలో ఫార్మసీ విద్య కీలకం



మాట్లాడుతున్న డైరెక్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్ : వైద్య రంగంలో ఫార్మసీ విద్య కీలక పాత్ర పోషిస్తుందని స్వామి వివేకానంద కళాశాల డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో స్వామి వివేకానంద కళాశాలలో ఫ్రెషర్స్ డేని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో ఉపాధి అవకాశాలు బాగున్నాయన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ కె.హేమామాలిని మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో చదివి కాళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తేవాలని కోరారు. ఆ తర్వాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అంతకుముందు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆటలు, ట్రెడిషనల్ డే, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఏఓ ఈ. వేణుగోపాల్‌రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ మత్స్యగిరి పాల్గొన్నారు.

మోత్కూరు-ఉప్పల్ మధ్య బస్సు నడపాలి

ఆత్మకూరు(ఎం) : మోత్కూరు-ఉప్పల్ మధ్య షటల్ బస్సు నడపాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనువాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు కల్పిస్తుండడంతో బస్సులన్నీ తొర్రూరు, తిరుమలగిరి నుంచే కిక్కిరిసి వస్తున్నాయని తెలిపారు. దీంతో మోత్కూరు బస్టాండ్‌లోని ప్రయాణికులకు ఆర్టీసీ బస్సుల్లో కాలుమోపడానికి కూడ చోటు ఉండటం లేదన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు షటల్ బస్సు నడిపినట్లయితే మోత్కూరుతో పాటు ఆత్మకూరు(ఎం) మండలం కప్రాయపల్లి, రహీంఖాన్‌పేట, ఆత్మకూరు(ఎం), రాయిపల్లి, మోటకొండూరు మండలం కొండాపురం, ముత్తిరెడ్డిగూడెం, కాటిపల్లి గ్రామాల ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి షటిల్ బస్సు నడపాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ ఉన్నారు.

బీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

వలిగొండ : మండలంలోని ఏదుళ్లగూడెంకు చెందిన మునుకుంట్ల బాలశెట్టిగౌడ్ ఇటీవల మృతిచెందాడు. మృతుడికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉండటంతో పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును ఆదివారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం నాతాళ్ల గూడెంకు చెందిన డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని యువతకు ఆయన సొంత నిధులతో ఏర్పాటు చేసిన లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంతం శ్రీనివాస్, మోటె నర్సింహ, బాలేశ్వర్, ఉద్దగిరి భాస్కర్, లింగ స్వామి, సైదులు, భరత్, వీరమల్లయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన 4వ వార్డు కౌన్సిలర్ ఎర్రవెల్లి మల్లమ్మ, యాదయ్య దంపతుల కుమారుడు ఎర్రవెల్లి పరశురాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించి పరశురాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి పిల్లల చదువులకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, గ్రామ శాఖ నాయకులు మోహనాచారి, కస్తూరి వీరస్వామి, శ్రీకాంత్ గౌడ్, పర్రెపాటి యుగేంధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కారుపోతుల వెంకన్న, మందుల సురేష్, ఎస్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు చేడె అంబేద్కర్, నాయకులు శ్రీనివాస్, సురేష్, సోమయ్య, యాదగిరి, అనిల్, రమేష్, సురేష్, సమ్మయ్య ఉన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం



మోత్కూరు : పాలడుగు పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్



అడ్డగూడూరు : ధర్మారంలో క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : గ్రామాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే సామేల్ ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు సమగ్ర అభివృద్ధిచెందుతాయన్నారు. గ్రామానికి కావాల్సిన సర్పంచ్ గ్రామ అభివృద్ధి కోసం తన దృష్టికి తీసుకొచ్చిన రెండు అదనపు తరగతి గదుల భవనానికి ఎంపీ కోటాలో నిధులు మంజూరు చేయిస్తానని, మిషన్ భగీరథలో వాటర్ ట్యాంకు మంజూరు చేయిస్తానని, మూసీ కాల్వ పునఃరుద్ధరణ కోసం నిధులు మంజూరు చేయిస్తానని సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య అడిగిన సమస్యలపై ఎమ్మెల్యే సామేల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఆకవరం లక్ష్మణాచారి, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, పంచాయతీ కార్యదర్శి గర్దాస్ శోభన్, మాజీ సర్పంచ్‌లు అంతటి నర్సయ్య, ముక్కాముల వీరయ్య, జిన్నం జెన్నమ్మ, బొక్క నర్సిరెడ్డి, మాజీ ఏపీఐడీసీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య, పేలపూడి సత్యనారాయణ చౌదరి, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, రిటైర్డ్ ఎంఈఓ యాదిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

అడ్డగూడూరు : క్రీడలతోనే మానసిక ఉల్లాసం అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు.మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో రూ.3.34లక్షలతో నిర్మించిన తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లక్ష్మీదేవి కాల్వ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం మండల పరిధిలోని అజీంపేటలో ఇటీవల మృతిచెందిన బోనర్సయ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆ కటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే తక్కల పహాడ్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీలో సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆగ్రామానికి చెందిన యువకులు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం జ్యోతిరాములు వార్డు సభ్యులు, కత్తుల భోభ , భద్రమ్మ, నర్సిహ్మావు, మందుల సువరణ, భాగ్యారావు కత్తుల సైదులు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, నాయకులు పాల్గన్నారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

బొమ్మలరామారం : మండలంలోని మాచన్‌పల్లి గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల కన్వీనర్ మైలారం జంగయ్య తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులుగా పొట్ట సత్యనారయణ, వట్టిపల్లి చంద్రయ్య ఉపాధ్యక్షులుగా పొట్ట బాలలింగం, వట్టిపల్లి రమేష్, ప్రచార కార్యదర్శులుగా పొట్ట మహేందర్, వట్టిపల్లి మహేష్ కార్యవర్గ సభ్యులుగా వట్టిపల్లి సుదర్శన్, పొట్ట క్రిష్ణ పొచయ్య, ఇస్తారి ఎన్నికాయ్యరు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామస్వామి, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుంభంను కలిసిన ఎస్ఐ

వలిగొండ : నూతనంగా విధుల్లో చేరిన వలిగొండ ఎస్ఐ మహేందర్‌లాల్ ఆదివారం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని జూబ్లిహిల్స్‌లోని ఆయన స్వగృహంలో కలిశారు. అనంతరం ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

శివదీక్షలు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో ఆదివారం గురుస్వామి సుర్వి సత్యనారాయణ ఆధ్వర్యంలో శివదీక్షలు ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు రాజమల్లేశ్, సుర్వి శివ, బొడిగె శివ, పాలెం దుర్గప్రసాద్, మచ్చ యాదగిరి, ఉడుతల చింటూ, ఇరుకు శివ, వెల్లంకి నర్సింహ, ధనుంజయ్య, దశరథ, మురళి, శ్రీనివాస్, వినోద్, బలరాం, ఎర్ర వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఐల బాధ్యతల స్వీకరణ





బాధ్యతలు స్వీకరిస్తున్న చౌటుప్పల్, యాదగిరిగుట్ట రూరల్ సీఐలు

చౌటుప్పల్ : చౌటుప్పల్ నూతన సీఐగా వి.అశోక్‌రెడ్డి ఆదివారం పోలీస్‌స్టేషన్‌లోని తన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు తమకు సహకరించాలని కోరారు. కాగా, ఎస్ఓటీలో పనిచేస్తున్న ఆయనను రాచకొండ కమిషనర్ శనివారం చౌటుప్పల్‌కు బదిలీ చేశారు. అదే విధంగా ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన సీఐ దేవేందర్ షీటీంకు బదిలీ అయ్యారు.

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట రూరల్ సీఐగా వేణుగోపాల్‌రావు ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన సురేందర్‌రెడ్డి బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో భువనగిరి స్పెషల్ బ్రాంచ్ సీఐగా ఉన్న వేణుగోపాల్‌రావు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.

జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, చిత్రంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, తదితరులు

భువనగిరి : జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం సందీప్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కేట్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ ఆవరణంలో నిరుపేదలకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సందీప్‌రెడ్డి యువసేన అధ్యక్షులు డోప్ప వెంకటేశం, యాటకుమార్, బచ్చు వెంకటేష్, అయూబ్, అబ్దుల్ గఫార్, బాలరాజు, దీపక్, గణేష్, లాలీ తదితరులు ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి జన్మదిన వేడుకలను హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయనకు జగదీశ్‌రెడ్డితో పాటు రాజ్యసభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, రవీంద్రకుమార్, పోచంపల్లికి చెందిన భువనగిరి మార్కెట్‌కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పర్నె మల్లారెడ్డి, పగిళ్ల రాంరెడ్డి, మేకల దేవేందర్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, వారాల విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బీసీ కుల గణనపై ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

రాజాపేట : బీసీ కులగణను చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీసీ సంఘం నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.బీసీలకు జనాభా లెక్కలు లేకపోవడం మూలంగా అనేక దశాబ్దాలుగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేష్, రంగ నరేష్ గౌడ్, రాంగొల్ల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, వరిమట్ల కనకయ్య, పుల్లంగారి శేషాద్రి, కాకల్ల భరత్ పాల్గొన్నారు.

నవీన్‌కు సేవా రత్న పురస్కారం



అవార్డు అందుకుంటున్న నవీన్

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదేవోభవ -పితృదేవోభవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కురుమేటి నవీన్ సేవలకుగాను సేవా రత్న పురస్కారం వరించింది. మిర్యాలగూడకు చెందిన జనయేత్రి ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నవీన్ సేవలను గుర్తించి సేవా రత్న పురస్కారంతో ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. ఐదేళ్లుగా వివిధ రకాల ప్రజాసేవా కార్యక్రమాలు చేస్తూ స్వయంగా 33సార్లు రక్తదానం చేసిన నవీన్ సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందజేశారు. మ్యూజిక్ డైరెక్టర్ ఆర్పీ పట్నాయక్ ఈ అవార్డును అందజేశారు.

ఆర్థిక సాయం అందజేత

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నిమ్మల చిన్న వీరయ్య ఇటీవల మృతిచెందాడు. ఆదివారం అదే గ్రామానికి చెందిన యువసైన్యం వాట్సప్ గ్రూప్ సభ్యులు కలిసి వీరయ్య కుటుంబానికి రూ.21వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆ గ్రామానికి చెందిన దామేర్ల వీరయ్య రూ.2వేలను అందజేశారు. ఏ కుటుంబానికి ఆర్థిక ఇబ్బంది ఉన్నా వారికి సాయంగా ఉంటామని గ్రూప్ సభ్యులు పేర్కొన్నారు.



నగదు అందజేస్తున్న వాట్సప్ గ్రూప్ సభ్యులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మోటకొండూరు : ఉపాధ్యాయులతో పాటు 2006-07 బ్యాచ్ విద్యార్థులు



మోటకొండూరు : ఉపాధ్యాయులతో పాటు 1996-97 బ్యాచ్ విద్యార్థులు



గుండాల : గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

మోటకొండూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పుడు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొంతం అంజిరెడ్డి, మాటూరి చంద్రయ్య, పూర్వ విద్యార్థులు బొట్ల శ్రీనివాస్, వంగాల చంద్రమౌళిగౌడ్, బొజ్జ శంకర్, బుగ్గ భాస్కర్, బోగారం శ్రీను, వెంకటేష్, రమాదేవి, సునీత, పద్మ, కల్పన, సరిత తదితరులు ఉన్నారు.

2006-07 బ్యాచ్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2006-07 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదిరెడ్డి, బాలగంగాధర్‌రెడ్డి, శ్రీనివాసాచార్యులు, ప్రతాప్‌రెడ్డి, జగన్‌మోహనాచారి, వెంకటేష్, దయాకర్, విద్యార్థులు భాస్కరుణి వంశీధర్, తండ శ్రావణ్‌కుమార్, బుగ్గ బాలరాజు, ఆలేటి నాగరాజు, బర్రెల శ్రీకాంత్, లావణ్య, సోఫియా, భూమండ్ల స్వాతి ఉన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆలేటి సంజీవరెడ్డి, భిక్షం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.